www.eenadupratibha.net

# ANDHRA PRADESH TEACHER ELIGIBILITY TEST

Answers are Circled in Red Colour

## Held on 16-3-2014

Total no. of Printed Pages : 32
ముద్రించిన మొత్తం పేజీలు : 32

## Paper - II
## Social Studies

BOOKLET D
బుక్‌లెట్

Hall Ticket No. / హాల్ టికెట్ నెంబరు

Signature of Invigilator / పర్యవేక్షకుని సంతకం

# TET-311-EM/TM

Time : 2 Hours, 30 Minutes
సమయం : 2 గం॥ 30 ని॥ లు

Max. Marks : 150
గరిష్ఠ మార్కులు : 150

**Instructions to the candidates :**
**అభ్యర్థులకు సూచనలు :**

1. Write your Hall Ticket number in the box provided at the left side of the booklet immediately after receiving the Test Booklet.
పరీక్షా బుక్‌లెట్‌ను తీసుకొన్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు భాగంలో ఉన్న బాక్సులో మీ హాల్ టికెట్ నెంబరు రాయాలి.
2. Check whether the Test Booklet contains as many pages as are printed on the top of this page.
ఈ పేజీ పై భాగంలో ముద్రించిన విధంగా పరీక్షా బుక్‌లెట్‌లో అన్ని పేజీలు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి.
3. Check whether all pages are printed properly. Do not remove any pages from the Test Booklet.
పరీక్షా బుక్‌లెట్‌లోని అన్ని పేజీల్లో ముద్రణ సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలి. పరీక్షా బుక్‌లెట్ లోని ఏ ఒక్క పేజీని తీసివేయకూడదు.
4. Indicate your answers on the given OMR answer sheet only. Read the instructions given on both sides of the OMR answer sheet and follow them accordingly. Do not write the answers in the Test Booklet.
మీ సమాధానాలు ఇచ్చిన OMR సమాధాన పత్రంలోనే గుర్తించాలి. OMR సమాధాన పత్రానికి ఇరువైపులా ఇచ్చిన సూచనలను చదివి అనుగుణంగా పాటించాలి. పరీక్షా బుక్‌లెట్‌లో సమాధానాలు రాయకూడదు.
5. This Test Booklet consists of 150 multiple choice questions. Answer all questions. Each question carries one (1) mark only.
ఈ పరీక్షా బుక్‌లెట్‌లో 150 బహుళైచ్ఛిక ప్రశ్నలున్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు (1) మాత్రమే ఉంటుంది.
6. Do not do any rough work in the Test Booklet. Use only the white paper provided at the end of the question booklet for rough work.
పరీక్షా బుక్‌లెట్‌లో ఎలాంటి చిత్తు పని చేయకూడదు. పరీక్షా బుక్‌లెట్ చివరలో ఇచ్చిన తెల్ల కాగితాన్ని మాత్రమే చిత్తు పనికై వినియోగించాలి.
7. After completion of the examination, hand over the OMR answer sheet to the Hall Superintendent without fail.
పరీక్ష పూర్తి అయిన వెంటనే OMR సమాధాన పత్రాన్ని హాలు సూపరింటెండెంట్‌కు తప్పని సరిగా అందజేయాలి.
8. Candidate will not be permitted to leave the examination hall till the completion of the stipulated examination time.
నిర్దేశించిన పరీక్షా సమయం పూర్తి కాకుండా పరీక్షా గదిని విడిచి వెళ్ళేందుకు అభ్యర్థిని అనుమతించరు.

www.eenadupratibha.net



## PART-I
## CHILD DEVELOPMENT AND PEDAGOGY

1. For the development of language, nativist perspective was proposed by
(1) Piaget
(2) Vygotsky
(3) Neom Chomsky
(4) Skinner

భాషాభివృద్ధికి 'నేటివిస్ట్ పర్‌స్పెక్టివ్'ను ప్రతిపాదించిన వారు .............
(1) పియాజె
(2) వైగోట్స్కీ
(3) నియోమ్ చామ్‌స్కీ
(4) స్కిన్నర్

2. The school of Psychology to which Carl Rogers belongs to is ..............
(1) cognitive
(2) humanistic
(3) structural
(4) behaviourist

కార్ల్ రోజర్స్ ఈ మనోవిజ్ఞాన శాస్త్రవాదానికి చెందినవాడు .............
(1) సంజ్ఞానాత్మక వాదం
(2) మానవతా వాదం
(3) సంరచనాత్మక వాదం
(4) ప్రవర్తనావాదం

3. Development follows the ...............
(1) Cephalo-Distal direction
(2) Proximo-Caudal direction
(3) Cephalo-Proximal direction
(4) Cephalo-Caudal direction

వికాసము .............
(1) శిరః దూరస్థ దిశను అనుసరిస్తుంది
(2) సమీప పాదాభిముఖ దిశను అనుసరిస్తుంది
(3) శిరః సమీప దిశను అనుసరిస్తుంది
(4) శిరః పాదాభిముఖ దిశను అనుసరిస్తుంది

4. Performing an activity for protecting oneself from emotional stress is known as .........
(1) emotional masks
(2) emotional display
(3) emotional catharsis
(4) emotional contagion

ఉద్వేగ ఒత్తిడి నుండి మనలను మనం కాపాడు కోవడం కొరకు చేసే కృత్యాన్ని ఇలా అంటారు .............
(1) ఎమోషనల్ మాస్క్స్
(2) ఎమోషనల్ డిస్‌ప్లె
(3) ఎమోషనల్ కెథార్సిస్
(4) ఎమోషనల్ కంటాజియన్

5. One of the following theories which says that the solution to a problem comes out suddenly is called ..........
(1) trial and error
(2) classical conditioning
(3) operant conditioning
(4) insight

క్రింది సిద్ధాంతాలలో ఒకటి అకస్మాత్తుగా సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపేది .............
(1) యత్న–దోషం
(2) శాస్త్రీయ నిబంధన
(3) కార్యక్రమయుత నిబంధన
(4) అంతర్దృష్టి

www.eenadupratibha.net



6. The suitable leadership style for a teacher for creation of a non-threatening learning environment in the classroom would be .............
   (1) laissez faire
   (2) democratic
   (3) authoritative
   (4) autocratic

   తరగతి గదిలో భయరహిత వాతావరణాన్ని కల్పించే సరియైన ఉపాధ్యాయ నాయకత్వ విధానము ......
   (1) లైసెజ్ ఫెయిర్
   (2) ప్రజాస్వామ్యయుత
   (3) అధికారయుత
   (4) నియంతృత్వ

7. One of the following is not a characteristic of programmed learning.
   (1) Active roles for learners in learning at every step
   (2) Immediate feedback
   (3) Presentation of content is in small steps
   (4) Learner cannot learn according to his speed

   కింది వాటిలో కార్యక్రమయుత అధ్యయన లక్షణం కానిది.
   (1) ప్రతి సోపానాన్ని అధ్యయించటంలో అభ్యాసికి చురుకైన పాత్ర ఉంటుంది
   (2) తక్షణ పరిపుష్టి ఉంటుంది
   (3) విషయం చిన్న చిన్న సోపానాలుగా ఉంటుంది
   (4) అభ్యాసి తనవేగానికి తగినట్లు అధ్యయించలేడు

8. A student has the habit of writing with his right hand. Due to loss of his right hand in an accident, he used his left hand for writing. It is an example of ..................
   (1) bilateral transfer
   (2) zero transfer
   (3) negative transfer
   (4) positive transfer

   ఒక విద్యార్థికి కుడిచేత్తో రాసే అలవాటు ఉంది. ప్రమాదంలో కుడి చేయి పోగొట్టుకోవటం వలన అతడు రాయటానికి ఎడమ చేతిని ఉపయోగించాడు. ఇది దీనికి ఉదాహరణ ...............
   (1) ద్విపార్శ్వక బదలాయింపు
   (2) శూన్య బదలాయింపు
   (3) ఋణాత్మక బదలాయింపు
   (4) ధనాత్మక బదలాయింపు

9. A strategy utilized to protect the ego from anxiety and frustration is called ..................
   (1) rationalization
   (2) mental health
   (3) defence mechanism
   (4) adaptation

   వ్యాకులత, కుంఠనాల నుండి అహాన్ని రక్షించుకో-వడానికి ఉపయోగించుకునే వ్యూహాన్ని ఇలా పిలుస్తారు .............
   (1) హేతుకీకరణము
   (2) మానసిక ఆరోగ్యము
   (3) రక్షక తంత్రం
   (4) అనుగుణ్యత

www.eenadupratibha.net



10. A school teacher planned to study the development of children over a period of 5 years from class I to V. The appropriate method for conducting this study is ................

(1) case study
(2) developmental study
(3) longitudinal study
(4) cross-sectional study

ఒక పాఠశాల ఉపాధ్యాయుడు పిల్లల వికాసంను 5 సంవత్సరాలపాటు 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు అధ్యయనము చేయుటకు ప్రణాళికను రూపొందించుకొనెను. ఈ అధ్యయనానికి తగిన అధ్యయన పద్ధతి .............

(1) కేస్ స్టడి
(2) డెవలప్‌మెంటల్ స్టడి
(3) లాంగిట్యుడినల్ స్టడి
(4) క్రాస్-సెక్షనల్ స్టడి

11. The memory traces formed in the mind are called ..............

(1) Cardiogram
(2) Mamogram
(3) Engram
(4) Encephalogram

మెదడు పై ఏర్పడు స్మృతి చిహ్నాలను ఇలా అంటారు.

(1) కార్డియోగ్రామ్
(2) మ్యామోగ్రామ్
(3) ఎన్‌గ్రామ్
(4) ఎన్‌సెఫలోగ్రామ్

12. One of the developmental tasks during the period of infancy is .........

(1) to learn to read and write
(2) to walk
(3) socially responsible behavior
(4) emotional maturity

శైశవ దశకు చెందిన ఒక వికాస కృత్యం .............

(1) పఠన మరియు లేఖన అధ్యయనం
(2) నడవడం
(3) సాంఘికంగా బాధ్యతాయుతమైన ప్రవర్తన
(4) ఉద్వేగ పరిపక్వత

13. Attention, retention, reproduction and reinforcement are the steps of this theory.

(1) Trial and error
(2) Operant conditioning
(3) Insight learning
(4) Social learning

అవధానము, ధారణ, పునరుత్పత్తి మరియు పునర్బలనలు సోపానాలు గల అభ్యసన సిద్ధాంతం.

(1) యత్న-దోషం
(2) కార్యసాధక నిబంధన
(3) అంతర్‌దృష్టి అభ్యసనం
(4) సాంఘిక అభ్యసనం

www.eenadupratibha.net



14. Aptitude test is meant for measuring the ..................

(1) abilities

(2) intelligence

(3) achievements

(4) interests

సహజ సామర్థ్య పరీక్ష ద్వారా మాపనము చేయునది.

(1) సామర్థ్యాలు

(2) ప్రజ్ఞా

(3) సాధనలు

(4) అభిరుచులు

15. More effective one among the following is ................

(1) learning from textbooks

(2) learning from school teacher

(3) learning to learn

(4) learning from a tuition master

క్రింది వానిలో అత్యంత ప్రభావవంతమైనది ...........

(1) పాఠ్యపుస్తకాల ద్వారా అధ్యయనం

(2) పాఠశాల ఉపాధ్యాయుని ద్వారా అధ్యయనం

(3) అధ్యయనం కొరకు అధ్యయించడం

(4) ట్యూషన్ మాస్టరు ద్వారా అధ్యయనం

16. One of the performance tests of intelligence is ...................

(1) Army alpha test

(2) Bhatia test battery

(3) Binet–Simon test

(4) Raven's progressive matrices test

ప్రజ్ఞా పరీక్షలకు చెందిన ఒక నిష్పాదన పరీక్ష .........

(1) ఆర్మీఆల్ఫా పరీక్ష

(2) భాటియా పరీక్ష మాల

(3) బినె–సైమన్ పరీక్ష

(4) రేవన్స్ ప్రోగ్రెసివ్ మాట్రిసెస్ పరీక్ష

17. The concept/characteristic observed in the sensorimotor stage of Piaget's cognitive development is :.............

(1) problem solving

(2) logical thinking

(3) unidimentional thinking

(4) object permanence

పియాజె సంజ్ఞానాత్మక వికాస సిద్ధాంతంలోని ఇంద్రియ చాలకదశలో పరిశీలించబడే భావన లేదా లక్షణం ......

(1) సమస్యా పరిష్కారము

(2) తార్కిక ఆలోచన

(3) ఏక మితి ఆలోచన

(4) వస్తు స్థిరత్వం

www.eenadupratibha.net



**18.** Usually, the assessment of learning is done during this phase of teaching.

(1) Motivative phase

(2) Any phase

(3) Post-active phase

(4) Pre-active phase

సాధారణంగా అభ్యసన మదింపు జరుపు బోధనా స్థాయి.

(1) ప్రేరణా స్థాయి

(2) ఎస్థాయిలోనైనా

(3) పోస్ట్‌యాక్టివ్ స్థాయి

(4) ప్రీయాక్టివ్ స్థాయి

**19.** Adolescents are not ...............

(1) stable

(2) involved in hero-worship

(3) influenced by friends

(4) sensitive to criticism

కౌమారులకు వర్తించనిది ..............

(1) స్థిరంగా ఉంటారు

(2) వ్యక్తి ఆరాధన చేస్తారు

(3) స్నేహితులచే ప్రభావితులు అవుతారు

(4) విమర్శకు స్పందిస్తారు

**20.** Gradual fading means ...............

(1) developing the intelligence of the child

(2) enhancing the help on the basis of the progress of the child

(3) reducing the help on the basis of the progress of the child

(4) continuing the help irrespective of the progress of the child

'క్రమాణ అస్థిత్వము' అనగా ..............

(1) పిల్లవాని ప్రజ్ఞను పెంపొందించుట

(2) పిల్లవాని ప్రగతి ఆధారంగా సహాయం పెంచుట

(3) పిల్లవాని ప్రగతి ఆధారంగా సహాయం తగ్గించుట

(4) పిల్లవాని ప్రగతితో సంబంధం లేకుండా నిరంతరం సహాయపడుట

**21.** As per the National Curriculum Framework–2005, teaching is for .....

(1) development of technological skills

(2) construction of knowledge

(3) information giving

(4) the completion of the syllabus

జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం–2005 ప్రకారం బోధన దీనికి ఉద్దేశించినది ..............

(1) సాంకేతిక నైపుణ్యాల పెంపుదలకు

(2) జ్ఞాన నిర్మాణమునకు

(3) సమాచారమిచ్చుటకు

(4) పాఠ్యాంశాలను పూర్తిచేయుటకు

www.eenadupratibha.net



22. Law of Effect was proposed by ..........
(1) Albert Bandura
(2) B. F. Skinner
(3) I. P. Pavlov
(4) E. L. Thorndike

ఫలిత నియమమును ప్రతిపాదించిన వారు ........
(1) ఆల్బర్ట్ బాండురా
(2) బి. ఎఫ్. స్కిన్నర్
(3) ఐ. పి. పావ్‌లోవ్
(4) ఇ. ఎల్. థార్న్‌డైక్

23. One of the following is not the purpose of a group project.
(1) Learner-centered learning
(2) Active learning
(3) Speedy learning
(4) Cooperative learning

క్రింది వానిలో గ్రూప్ ప్రాజెక్టు కానిది.
(1) అభ్యాసి కేంద్రిత అధ్యయనమునకు
(2) చురుకుగా అధ్యయించుటకు
(3) వేగంగా అధ్యయించుటకు
(4) సహకార అధ్యయనము

24. A person is not satisfied with his job. He requires the following guidance.
(1) Personnel
(2) Educational
(3) Family
(4) Vocational

తన వృత్తియందు సంతృప్తి నొందని ఒక వ్యక్తికి దిగువ నీయబడిన మార్గ దర్శకత్వం అవసరం.
(1) వ్యక్తిగత
(2) విద్యా
(3) కుటుంబ
(4) వృత్తి సంబంధ

25. Leisure is the right ..................
(1) of educationally backward children
(2) of bright children
(3) when there are no exams
(4) of every child

విరామము ఒక హక్కు ..............
(1) విద్యలో వెనకబడిన పిల్లలకి
(2) ప్రతిభావంతులైన పిల్లలకి
(3) పరీక్షలు లేని సమయంలో
(4) పిల్లలందరికి

26. As per the Right to Education Act–2009, the following statement is correct.
(1) Admission cannot be rejected for want of T.C.
(2) Admission cannot be given directly to age appropriate class
(3) Admission cannot be given after the prescribed period
(4) Admission can be rejected for want of T.C.

విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం దిగువ ప్రవచనములలో ఒకటి సరియైనది.
(1) బదిలీ ధృవపత్రము లేదని ప్రవేశము తిరస్కరించకూడదు
(2) వయసుకు తగిన తరగతిలో నేరుగా ప్రవేశము ఇవ్వకూడదు
(3) నిర్ణీత వ్యవధి దాటిన తర్వాత ప్రవేశము ఇవ్వకూడదు
(4) బదిలీ ధృవపత్రం లేనిచో ప్రవేశము తిరస్కరించవచ్చు

www.eenadupratibha.net


27. Mental health is defined as 'the adjustment of individuals to themselves and the world at large with a maximum of effectiveness, satisfaction, cheerfulness and socially considerate behavior and the ability of facing and accepting the realities of life'. This definition was given by .................
(1) Raymond B. Cattle
(2) Bernard
(3) Sigmund Freud
(4) Crow and Crow

'మానసికారోగ్యమంటె వ్యక్తులు తమకు తాము మొత్తం ప్రపంచంతో అనుగుణ్యత చెంది, సమర్థవంతంగా, సంతృప్తికరంగా, సంతోషదాయకంగా, సాంఘికానుకూలమైన ప్రవర్తనను నెలకొల్పుకొని నిత్యజీవితంలోని పరిస్థితులను సక్రమంగా ఎదుర్కొని అంగీకరించడం' అని నిర్వచించినవారు .............
(1) రెమాండ్ బి. క్యాటిల్
(2) బెర్నార్డ్
(3) సిగ్మండ్ ఫ్రాయిడ్
(4) క్రో & క్రో

28. In the modern context, teaching is considered as ..............
(1) a spontaneous activity
(2) an art
(3) an unplanned activity
(4) a science

ఆధునిక కాలానుగుణంగా బోధనను ఈ విధంగా పరిగణిస్తారు .............
(1) ఒక అయత్న సిద్ధ కృత్యం
(2) ఒక కళ
(3) ప్రణాళికేతర కృత్యం
(4) ఒక శాస్త్రం

29. One of the following is an effective motivation for learning.
(1) Learning for self satisfaction
(2) Learning for rank
(3) Learning for avoiding punishment
(4) Learning for rewards

క్రింది వానిలో ఒకటి అభ్యసనకు ప్రభావవంతమైన ప్రేరణ.
(1) ఆత్మ సంతృప్తికై అభ్యసనం
(2) ర్యాంక్ కొరకు అభ్యసనం
(3) శిక్షను తప్పించుకొనుటకు అభ్యసనం
(4) బహుమతులకై అభ్యసనం

30. 'Children learn to act in accordance with internal ideas rather than impulse' was stated by ...............
(1) Bruner
(2) Piaget
(3) Chomsky
(4) Vygotsky

'పిల్లలు ప్రచోదనలతో కాకుండా అంతర్గత భావాల ఆధారంగా స్పందించడాన్ని నేర్చుకుంటారని' తెలిపిన వారు .............
(1) బ్రూనర్
(2) పియాజె
(3) చామ్‌స్కీ
(4) వైగోట్స్కీ

www.eenadupratibha.net



**31-36** ఈ కింది పద్యాన్ని చదవండి. **31** నుండి **36** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

తనయుఁడుఁ గాఁడు శాత్రవుఁడు దానవభర్తకు వీఁడు దైత్య వం
దనవనమందుఁ గంట కయుతక్షితి జాతము భంగిఁ బుట్టి నాఁ
డన వరతంబు రాక్షసకులాంతకుఁ బ్రస్తుతి సెయుచుండు దం
డనమునఁగాని శిక్షలకు డాయఁడు పట్టుడు కొట్టుడుద్ధతిన్.

**31.** 'తనయుడు' – పదానికి అర్థం .............

(1) శరీరం

(2) కుమారుడు

(3) తృప్తి

(4) తండ్రి

**32.** 'దైత్య వందనవనమందుఁ గంటకయుత క్షితిజాతము భంగి' – ఈ వాక్యములోని అలంకారము ..........

(1) ఉపమ

(2) రూపకం

(3) అతిశయోక్తి

(4) ఉత్ప్రేక్ష

**33.** 'కులాంతకుడు' – పదములోని సంధి .............

(1) గుణ సంధి

(2) అకార సంధి

(3) సవర్ణ దీర్ఘ సంధి

(4) ఉత్వ సంధి

**34.** ఈ పద్య పాద గణాలు .............

(1) సభరనమయవ

(2) మసజసతతగ

(3) భరనభభరవ

(4) నజభజజజర

**35.** ఈ పద్యంలో 'దానవభర్త' అను పదం ఎవరిని సూచిస్తుంది .............

(1) రావణాసురుడిని

(2) మహిషాసురుడిని

(3) హిరణ్యకశిపుడిని

(4) ప్రహ్లాదుడిని

**36.** 'రాక్షస కులాంతకుడు' .............

(1) బ్రహ్మ

(2) విష్ణువు

(3) రావణ బ్రహ్మ

(4) హిరణ్య కశిపుడు

37. 'నేను నీతో 'నేనురాను' అని చెప్పాను'' – ఈ వాక్యం.
(1) పరోక్షానుకృతి వాక్యం
(2) ప్రత్యక్షానుకృతి వాక్యం
(3) సామాన్య వాక్యం
(4) సంశ్లిష్ట వాక్యం

38. 'అద్భుతము' – అను పదానికి వికృతి.
(1) అబుతం
(2) అబ్బుతం
(3) అదుబుతము
(4) అబ్బురము

39. కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి పొందిన జాషువా రచన ............
(1) గిజిగాడు
(2) గబ్బిలం
(3) క్రీస్తుచరిత్ర
(4) పిరదౌసి

40. 'అంబుదము' – అను పదానికి పర్యాయపదం ......
(1) మేఘము
(2) పద్మము
(3) నీరు
(4) ఆకాశం

41. 'మసిపూసి మారేడు కాయ చేయడం' – అనేది ఒక.
(1) వ్యంగ్యం
(2) నానుడి
(3) జాతీయం
(4) సామెత

42. గురజాడ వారి 'కన్యక' – ఈ రూపంలో ఉంటుంది.
(1) గద్యం
(2) ముత్యాల సరం
(3) వచన కవిత
(4) ద్విపద

43. 'అరుణాస్పదపురము' – పదం ఈ సమాసం.
(1) సంభావనా పూర్వపద కర్మధారయం
(2) సంభావనా ఉత్తరపద కర్మధారయం
(3) విశేషణ ఉత్తరపద కర్మధారయం
(4) విశేషణ పూర్వపద కర్మధారయం

44. పూర్వ లేఖనా సంప్రదాయంలోని 'గఙ్గ' అనుపదాన్ని ప్రస్తుత లేఖనా సంప్రదాయంలో ఇలా వ్రాస్తారు ......
(1) గఙ్‌గ
(2) గఙో
(3) గగ్గ
(4) గంగ

45. 'బాగా చదివితే మార్కులు వస్తాయి' – ఈ వాక్యంలో 'చదివితే' అనేది ............
(1) ప్రధాన క్రియ
(2) చేదర్థక క్రియ
(3) సమాపక క్రియ
(4) అసమాపక క్రియ

46. 'పురం' – పదానికి గల నానార్థాల్లో ఒకటి ...........
(1) శరీరం
(2) రంధ్రం
(3) పూర్వం
(4) సంపూర్ణం

47. 'నట రత్నాలు' – అను గ్రంథ రచయిత ............
(1) మునిమాణిక్యం నరసింహారావు
(2) నందమూరి తారక రామారావు
(3) ముక్కామల నరసింహారావు
(4) మిక్కిలినేని రాధా కృష్ణమూర్తి

48. 'తూగుటుయ్యేల' – విడదీయగా.
(1) తూగుట + ఏల
(2) తూగుటుయ్య + ఏల
(3) తూగు + ఉయ్యేల
(4) తూగుటు + ఉయ్యేల

www.eenadupratibha.net



**49-54 ఈ కింది గద్యాన్ని చదవండి. 49 నుండి 54 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.**

కొందరు ఆత్మాశ్రయ కవిత్వమును భావకవిత్వము అనియు, పరాశ్రయ కవిత్వమును వస్తు కవిత్వ మనియు చెప్పుదురు. ఇందులో వస్తుకవిత్వమనునది ఆఖ్యానరూపముగా గాని, సంవాద రూపముగా గాని ఉండును. ఈ రూపభేదమును బట్టియె శ్రవ్యదృశ్య కావ్య వివరణ మేర్పడినది. మరి భావకవిత్వమును దానిని మన ప్రాచీనులు మధుర కవిత్వమని పేర్కొని, సాహిత్యమును స్థూలముగా మధుర శ్రవ్యదృశ్యకావ్య విశేషములుగా వర్గీకరించిరి. ఈ వర్గీకరణము సాక్షాత్తు పాశ్చాత్యుల వర్గీకరణముతో యథాతథముగా సంప్రదించు చున్నది. కాని ఆత్మాశ్రయ పరాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనమును మన పూర్వులు చేయలేదు. ఆ వివరణములును, ఆ నిర్వచనములును తార్కిక పరీక్షకు నిలువజాలవనెడి తలంపుతో వారాజోలికి పోరైరి బోలు. ఆత్మాశ్రయ కవిత్వముగా లేదా భావకవిత్వముగా మనము చెప్పుకొనెడి రచనలన్నియు వస్తు రహితమైన కవితా మాధుర్యము గలవి యగుటచే సాముదాయకముగా మధుర కవిత్వ శబ్దమునే ఆ జాతి కంతకును వ్యపదేశముగా నిర్దేశించిరి. ప్రథమ భావకవిత్వమునకు పాశ్చాత్యలక్షణానుసారము గీతి ప్రధానము. ఈ ధర్మము నెరిగియె మన ప్రాచీనులు మధుర కవిత్వమున గేయమునకు మొదటి స్థానమిచ్చిరి.

49. ఆఖ్యాన రూపమున ఉండు కవిత్వము
(1) వచన కవిత్వము
(2) భావ కవిత్వము
(3) యక్షగానం
(4) వస్తు కవిత్వం

50. 'ఆత్మాశ్రయ కవిత్వము' ను ఇలా కూడా చెప్తారు.
(1) భావ కవిత్వము
(2) వస్తు కవిత్వము
(3) ఆత్మను గురించిన కవిత్వము
(4) స్వీయచరిత్ర

51. ప్రథమ భావకవిత్వమునకు ప్రధానమైన పాశ్చాత్య లక్షణము
(1) ఛందస్సు
(2) భాష
(3) గీతి
(4) శృతి

52. భావ కవిత్వమును మన ప్రాచీనులు ఇలా పేర్కొన్నారు.
(1) లలిత కవిత్వం
(2) మధుర కవిత్వం
(3) శ్రవ్య కవిత్వం
(4) చిత్ర కవిత్వం

53. భావకవిత్వము, ఆత్మాశ్రయ కవిత్వము లోని రచనలన్నియు
(1) అలంకార సహితమైన కవితా మాధుర్యము గలవి
(2) అలంకార రహితమైన కవితా మాధుర్యము గలవి
(3) వస్తు సహితమైన కవితా మాధుర్యము గలవి
(4) వస్తు రహితమైన కవితా మాధుర్యము గలవి

54. మన పూర్వులు
(1) ఆత్మాశ్రయ పరాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనము చేసారు
(2) ఆత్మాశ్రయ వస్త్వాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనము చేయలేదు
(3) ఆత్మాశ్రయ పరాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనము చేయలేదు
(4) ఆత్మాశ్రయ వస్త్వాశ్రయ విభేద వివరణమున భావకవిత్వ నిర్వచనము చేసారు

www.eenadupratibha.net



55. 'సాముహిక విద్యాసౌకర్యాలకు కావ్యభాష చాలదు' – అను సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వారు

(1) గిడుగు రామమూర్తి

(2) వేదం వేంకటరాయ శాస్త్రి

(3) కందుకూరి వీరేశలింగం

(4) గురజాడ అప్పారావు

56. 'వక్తృత్వ శిక్షణ' ద్వారా విద్యార్థులలో పెంపొందే నైపుణ్యం

(1) లేఖనం

(2) పఠనం

(3) భాషణం

(4) శ్రవణం

57. వ్యవస్థీకరించిన జ్ఞానభాగమే –

(1) అభ్యసనానుభవాలు

(2) విద్యా ప్రణాళిక

(3) బోధనాభ్యసనం

(4) పాఠ్య ప్రణాళిక

58. 'డాల్టన్ పద్ధతి'లో ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఇవ్వటానికి తయారు చేసుకొనేవి

(1) కృత్యాలు

(2) నియోజనాలు

(3) పటాలు

(4) అభ్యాసాలు

59. 'SIET' – అంటే

(1) వృత్తి విద్యా సంస్థ

(2) సర్వశిక్షా అభియాన్

(3) రాష్ట్ర విద్యా సాంకేతిక సంస్థ

(4) జాతీయ విద్యా సాంకేతిక సంస్థ

60. విద్యాలక్ష్యాలను సాధించటానికి విద్యావిధానంలో చేరిన విద్యాప్రక్రియ

(1) బోధనాభ్యసన ప్రక్రియ

(2) అభ్యసనం

(3) బోధన

(4) మూల్యాంకనం

www.eenadupratibha.net



61. Identify the correct words in the following blanks.
Co-curricular activities must be related (a) (b) academic work and supplement (c) .
(1) (a) to, (b) the, (c) it
(2) (a) about, (b) the, (c) these
(3) (a) to, (b) a, (c) those
(4) (a) about, (b) an, (c) them

62. (a) He went to the post office.
(b) He bought some postal stationery.
If you combine the above sentences correctly, you will get :
(1) He bought some postal stationery, so he went to the post office.
(2) He went to the post office in order to buy some postal stationery.
(3) He went to the post office to bought some postal stationery.
(4) He went to the post office to buy some postal stationery.

63. Read the following four parts of a sentence.
(a) For when verse is read aloud
(b) It is the ear
(c) Which is the true test of verse
(d) Not the eye
(e) It sounds different from prose
Now place them in the correct order to make a grammatically correct sentence.
(1) (b) (e) (c) (a) (d)
(2) (b) (a) (c) (e) (d)
(3) (b) (d) (c) (a) (e)
(4) (b) (c) (d) (a) (e)

64. While writing a precis of a passage, you must reduce the passage to ......
(1) one-fifth its length
(2) one-fourth its length
(3) one-third its length
(4) half its length

65. She said to him, "Are you coming with me or not?"
If you report the above sentence correctly, you will get ............
(1) She asked to him whether she was coming with him or not.
(2) She said to him if he was coming with her.
(3) She told him whether he was coming with him or not.
(4) She asked him whether he was coming with her or not.

66. Identify the meaning of the phrase underlined in the following sentence.
The bus <u>broke down</u> on the ghat road.
(1) met with an accident
(2) was damaged
(3) stopped due to mechanical failure
(4) stops

67. Identify the synonym of the word underlined in the following sentence.

The patient's deteriorating health condition became enigmatic to the doctors as days passed.

(1) wobbling
(2) puzzling
(3) chronic
(4) anxious

68. Identify the antonym of the word underlined in the following sentence.

At school, the boy had an erratic behavior.

(1) right
(2) fantastic
(3) ecstatic
(4) incredible

69. Identify the sentence that contains a noun clause.

(1) Inspite of his earning money, no one knows how.
(2) Although he earns money, no one knows how.
(3) How he earns money is a mystery.
(4) Tell me why did you go there?

70. Identify the adjective clause that can replace the underlined part of the following sentence.

They visited a village without any inhabitants.

(1) They visited village with no inhabitants.
(2) They visited a village where there were no inhabitants.
(3) They, who visited a village, without any inhabitants.
(4) They visited village with no one living there.

71. Check the correctness of the two sentences given below.

(a) That company provides equal opportunities to women.

(b) Great is the struggle, and great is also the prize.

(1) Sentence (a) is wrong and sentence (b) is correct.
(2) Sentence (a) is correct and sentence (b) is wrong.
(3) Both the sentences are correct.
(4) Both the sentences are wrong.

72. How do you disagree with the negative statement given below?

Didn't you receive my e-mail yesterday?

(1) Yes, I haven't.
(2) No, I did.
(3) Yes, I didn't.
(4) No, I didn't.

www.eenadupratibha.net

73. Identify the part of speech of the word underlined in the following sentence.

He bought a gold ring for his wife.

(1) Conjunction
(2) Pronoun
(3) Adjective
(4) Noun

74. Identify the sentence that shows the speaker's past habit.

(1) I go to the cinema every Sunday.
(2) I used to go to the cinema every Sunday.
(3) I had to go to the cinema every day.
(4) I went to the cinema every day.

75. Identify the active form of the sentence.

'She likes being admired.'

(1) She likes people admiring her.
(2) She would like if she admired others.
(3) She likes to admiring others.
(4) She likes admiring others.

76. 'Anil is not taller than Ravi.'

If you change the above sentence, into the positive degree correctly, you will get ...........

(1) Ravi is so tall as Anil.
(2) Ravi is taller than Anil.
(3) Ravi is as taller as Anil.
(4) Ravi is at least as tall as Anil.

77. Match the words and their categories.

| Words | Categories |
|---|---|
| (a) used | (d) modal auxiliaries |
| (b) to be | (e) full verb |
| (c) can | (f) principle auxiliaries |

(1) (c) – (e), (a) – (d), (b) – (f)
(2) (a) – (e), (b) – (f), (c) – (d)
(3) (b) – (f), (a) – (d), (c) – (e)
(4) (a) – (d), (b) – (e), (c) – (f)

78. Identify the correct question tag for the statement.

Ram and his wife put a lot of money in the donation box last year.

(1) Didn't they?
(2) Didn't he?
(3) Do they?
(4) Don't they?

79. 'She is too weak to walk.'

If you change the above sentence, into a complex sentence correctly, you will get ................

(1) She is weak but she cannot walk.
(2) She is very weak and she cannot walk.
(3) She is so weak and so she cannot walk.
(4) She is so weak that she cannot walk.

80. Identify the sentence that contains an adverb clause of concession.

(1) Note down the date, or else you may forget.
(2) Although he noted down the date, but he forgot to attend the meeting.
(3) Although he noted down the date, he forgot to attend the meeting.
(4) Note down the date, lest you will forget.

**81 to 84 : Read the following passage carefully and answer the questions given below it.**

The first thing the children wanted to do at the zoo was to ride an elephant. They were frightened as they climbed the ladder to take their seats on the swaying back of the huge beast. Elephants look like awkward creatures as they move along heavily, their legs covered with loose folds of tough skin and their trunk swinging from side to side in search of food or drink. An elephant has great strength due to which it can drag heavy loads with ropes, but it can also use its trunk to pick up small articles such as coins or nuts from the ground.

81. Where is the elephant?
    (1) At the school
    (2) At a circus
    (3) At the zoo
    (4) At the forest

82. Which word in the passage describes the elephant?
    (1) swaying
    (2) tough
    (3) loose
    (4) awkward

83. What does the elephant use to search for food or drink?
    (1) Its trunk
    (2) Its legs
    (3) Its body
    (4) Its skin

84. Identify the correct statement about an elephant's skill.
    (1) It cannot move heavy things
    (2) It can pick very small things from the ground
    (3) It can see things at a great distance
    (4) It is a huge beast

www.eenadupratibha.net

85. How many sounds are there in the English language?

(1) twenty-four ✓

(2) forty-five

(3) forty-four

(4) forty

86. Why are some poems included in English Readers?

(1) To help pupils to identify figures of speech

(2) To help pupils to read them and enjoy

(3) To let pupils learn meter and prosody

(4) To teach poetic words

87. In a language question paper, how much weightage may be given for 'KNOWLEDGE'?

(1) about 20%

(2) about 60%

(3) about 5%

(4) about 80%

88. To which category does a TV belong as a teaching aid?

(1) Authentic aid

(2) Visual aid

(3) Audio aid

(4) Audio-visual aid

89. How many syllables are there in the word, matches?

(1) two

(2) four

(3) three

(4) one

90. How many language skills does an educated person learn?

(1) two

(2) only one

(3) three

(4) four

www.eenadupratibha.net

www.eenadupratibha.net



91. 'Right to set up an association' is an example of ..................
(1) economic right
(2) political right
(3) social right
(4) legal right

'సంఘాలను ఏర్పరచుకునే హక్కు' అనునది దీనికి ఉదాహరణ ..............
(1) ఆర్థిక హక్కు
(2) రాజకీయ హక్కు
(3) సామాజిక హక్కు
(4) చట్టపరమైన హక్కు

92. River water is an example of .........
(1) public good
(2) free good
(3) private good
(4) economic good

నదుల నుండి లభించు నీరు దీనికి ఉదాహరణ .........
(1) సార్వజనిక వస్తువు
(2) ఉచిత వస్తువు
(3) ప్రయివేటు వస్తువు
(4) ఆర్థిక వస్తువు

93. The price of a product is determined by the interaction of these two things ..............
(1) demand and supply
(2) supply and consumption
(3) production and supply
(4) demand and production

ఈ రెండింటి మధ్య జరిగే అంతర్చర్య ద్వారా ఒక వస్తువు యొక్క ధర నిర్ణయించ బడుతుంది ..............
(1) డిమాండు మరియు సరఫరా
(2) సరఫరా మరియు వినియోగం
(3) ఉత్పత్తి మరియు సరఫరా
(4) డిమాండు మరియు ఉత్పత్తి

94. The lines connecting the places receiving equal amounts of temperature are called ................
(1) isopleths
(2) isobars
(3) isotherms
(4) isohyets

ఒకే ఉష్ణోగ్రత గల ప్రదేశాలను కలుపుతూ గీసే రేఖలను ఈ విధంగా పిలుస్తారు ..............
(1) సమమాన రేఖలు
(2) సమభార రేఖలు
(3) సమోష్ణగ్రతా రేఖలు
(4) సమవర్షపాత రేఖలు

www.eenadupratibha.net



95. Winds blowing from the subtropical high pressure belts to the subpolar low pressure belts are known as ......

(1) westerlies

(2) trade winds

(3) seasonal winds

(4) local winds

ఉప అయన రేఖా అధిక పీడన మేఖలల నుండి ఉప-ధృవ అల్పపీడన మేఖలల వైపునకు వీచే పవనాలను ఇలా పిలుస్తారు.

(1) పశ్చిమ పవనాలు

(2) వ్యాపార పవనాలు,

(3) కాలాన్నిబట్టి వీచే పవనాలు

(4) స్థానిక పవనాలు

96. The weight of the water vapour present in a unit volume of air is called ..............

(1) atmospheric humidity

(2) absolute humidity

(3) relative humidity

(4) specific humidity

ఒక నిర్ణీత పరిమాణంలో, గాలిలో గల నీటి ఆవిరి బరువును ఈ విధంగా పిలుస్తారు ..............

(1) వాతావరణ ఆర్ద్రత

(2) నిర్దిష్ట ఆర్ద్రత

(3) సాపేక్ష ఆర్ద్రత

(4) విశిష్ట ఆర్ద్రత

97. The cyclones in the Gulf of Mexico are called ............

(1) Cyclones

(2) Willy-Willy

(3) Typhoons

(4) Hurricanes

మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఇలా పిలుస్తారు ..............

(1) తుఫానులు

(2) విల్లీ-విల్లీ

(3) టైఫూన్లు

(4) హరికేన్లు

98. The sea that has low salinity is .......

(1) Caspian Sea

(2) Mediterranean Sea

(3) Baltic Sea

(4) Dead Sea

అతి తక్కువ లవణీయత కలిగిన సముద్రము ......,

(1) కాస్పియన్ సముద్రం

(2) మధ్యధరా సముద్రం

(3) బాల్టిక్ సముద్రం

(4) మృత సముద్రం

99. 'Doldrums' encircle the earth near the ..............

(1) Equator

(2) Antarctic Circle

(3) Arctic Circle

(4) Tropic of Cancer

'డోల్డ్రమ్స్' గా పిలువబడే అల్ప పీడన మేఖల భూగోళం చుట్టూ ఈ ప్రాంతంలో ఏర్పడుతుంది ..............

(1) భూమధ్యరేఖ

(2) అంటార్కిటిక్ వలయం

(3) ఆర్కిటిక్ వలయం

(4) కర్కటరేఖ

www.eenadupratibha.net



100. The temperate grasslands of Eurasia are called ..............
(1) Downs
(2) Pampas
(3) Prairies
(4) Steppes

యురేషియా లోని సమశీతోష్ణ మండల పచ్చికబయళ్ళను ఇలా పిలుస్తారు ..............
(1) డౌన్లు
(2) పంపాలు
(3) ప్రయరీలు
(4) స్టెప్పీలు

101. The principal god of Egyptians during the Bronze age was ..............
(1) Indra
(2) Sun
(3) Rain
(4) Pasupati

కాంస్యయుగములో ఈజిప్టియన్ల ప్రధాన దైవము
(1) ఇంద్రుడు
(2) సూర్యుడు
(3) వరుణుడు
(4) పశుపతి

102. 'Crusades' were fought between .......
(1) Christians and Muslims
(2) Romans and Greeks
(3) Jews and Persians
(4) Christians and Jews

'క్రూసేడులు' వీరి మధ్య జరిగినవి ..............
(1) క్రైస్తవులు మరియు మహమ్మదీయులు
(2) రోమనులు మరియు గ్రీకులు
(3) యూదులు మరియు పర్షియన్లు
(4) క్రైస్తవులు మరియు యూదులు

103. Tansen, a famous musician was in the court of the Mughal ruler.........
(1) Humayun
(2) Shahjahan
(3) Jahangir
(4) Akbar

ప్రఖ్యాతి చెందిన సంగీత విద్వాంసుడు, తాన్‌సేన్ ఈ మొఘలాయి రాజు దర్బారులో ఉండేవాడు .........
(1) హుమాయూన్
(2) షాజహాను
(3) జహాంగీరు
(4) అక్బరు

104. The renaissance movement was first started in this country –
(1) Spain
(2) Italy
(3) England
(4) France

పునరుజ్జీవన ఉద్యమం ఈ దేశంలో మొదటగా ప్రారంభ మయింది ..............
(1) స్పెయిను
(2) ఇటలీ
(3) ఇంగ్లండు
(4) ఫ్రాన్సు

www.eenadupratibha.net



105. Spinning Jenny was invented by ....
(1) James Hargreaves
(2) Cartwright
(3) Samuel Crompton
(4) Richard Arkwright

'స్పిన్నింగ్ జెన్నీ' యంత్రాన్ని కనిపెట్టిన వారు ........
(1) జేమ్స్ హార్‌గ్రీవ్స్
(2) కార్ట్‌రైట్
(3) శామ్యూల్ క్రాంప్టన్
(4) రిచర్డ్ ఆర్క్‌రైట్

106. The time taken by the Constituent Assembly to prepare our Constitution was ..............
(1) two years, six months, thirteen days
(2) two years, eleven months
(3) two years, eleven months, eighteen days
(4) two years, three months, twelve days

రాజ్యాంగపరిషత్తుకు, మన రాజ్యాంగాన్ని రచించడానికి పట్టిన సమయం ..............
(1) రెండు సంవత్సరముల ఆరునెలల పదమూడు రోజులు
(2) రెండు సంవత్సరముల పదకొండు నెలలు
(3) రెండు సంవత్సరముల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు
(4) రెండు సంవత్సరముల మూడు నెలల పన్నెండు రోజులు

107. The power to enact laws on the subject, 'agriculture' is vested with this list.
(1) Residual list
(2) Concurrent list
(3) State list
(4) Central list

'వ్యవసాయం' నకు సంబంధించిన అంశంపై శాసనాలను చేసే అధికారం ఈ జాబితాలో చేర్చబడింది ..............
(1) అవశిష్ట జాబితా
(2) ఉమ్మడి జాబితా
(3) రాష్ట్ర జాబితా
(4) కేంద్ర జాబితా

108. The number of the Lok Sabha seats in Andhra Pradesh are ..............

ఆంధ్ర ప్రదేశ్‌కు గల లోకసభ స్థానాలు ............
(1) 39
(2) 40
(3) 44
(4) 42

www.eenadupratibha.net



**109.** This is one of the voluntary functions of the Gram Panchayat.

(1) Encouraging cooperative societies

(2) Arranging electric lights along the roads

(3) Maintenance of burial grounds

(4) Supplying drinking water

గ్రామపంచాయితీ వీలును బట్టి నిర్వహించే విధులలో ఇది ఒకటి ..............

(1) సహకార సంఘాలను ప్రోత్సహించడం

(2) రోడ్లపై విద్యుద్దీపాలను ఏర్పాటు చేయడం

(3) శ్మశానాలను నిర్వహించుట

(4) త్రాగునీటి సరఫరా

**110.** Microeconomics is also known as ..............

(1) expenditure theory

(2) price theory

(3) aggregate economics

(4) income theory

సూక్ష్మ అర్థశాస్త్రాన్ని ఇలా కూడా పిలుస్తారు ...........

(1) వ్యయ సిద్ధాంతం

(2) ధరల సిద్ధాంతం

(3) మొత్తం ఆర్థిక కార్యకలాపాలు

(4) ఆదాయ సిద్ధాంతం

**111.** The chairman of the Zilla Parishad is elected by ..............

(1) presidents of Mandal Parishad

(2) sarpanches in the districts

(3) elected members of Zilla Parishad

(4) directly by the voters

జిల్లా పరిషత్తు ఛైర్మన్‌ను ఎన్నుకొనువారు ............

(1) మండల పరిషత్తుల అధ్యక్షులు

(2) జిల్లా సర్పంచ్‌లు

(3) జిల్లా పరిషత్తుకు ఎన్నుకోబడిన సభ్యులు

(4) ఓటర్లచే ప్రత్యక్షంగా

**112.** The formula to calculate the per capita income of the nation is ..........

(1) $\dfrac{\text{National Income at constant prices}}{\text{Population}}$

(2) $\dfrac{\text{Population}}{\text{National Income}}$

(3) $\dfrac{\text{National Income}}{\text{Price Index}}$

(4) $\dfrac{\text{National Income}}{\text{Population}}$

తలసరి ఆదాయాన్ని కనుగొను సూత్రం .............

(1) $\dfrac{\text{స్థిర ధరలలో జాతీయాదాయం}}{\text{జనాభా}}$

(2) $\dfrac{\text{జనాభా}}{\text{జాతీయాదాయం}}$

(3) $\dfrac{\text{జాతీయాదాయం}}{\text{ధరల సూచిక}}$

(4) $\dfrac{\text{జాతీయాదాయం}}{\text{జనాభా}}$

www.eenadupratibha.net



113. Krishna river originates near ........

(1) Mahabaleshwar

(2) Nandidurga hills

(3) Varaha hills

(4) Triyambak

కృష్ణా నది యొక్క జన్మ స్థానము ..............

(1) మహాబలేశ్వర్

(2) నందిదుర్గ కొండలు

(3) వరాహ కొండలు

(4) త్రయంబకము

114. An Indian revolutionary who escaped from India to Japan in 1915 was ..............

(1) Rajguru

(2) Rash Behari Bose

(3) Bhagat Singh

(4) Subhas Chandra Bose

1915 వ సంవత్సరములో భారత దేశం నుండి తప్పించుకుని జపానుకు వెళ్ళిన భారతీయ విప్లవకారుడు ..............

(1) రాజగురు

(2) రాస్ బిహారీ బోస్

(3) భగత్ సింగ్

(4) సుభాష్ చంద్ర బోస్

115. North America extends between these latitudes.

(1) $8^0$ and $80^0$ North latitudes

(2) $5^0$ and $60^0$ North latitudes

(3) $7^0$ and $83^0$ North latitudes

(4) $20^0$ and $80^0$ North latitudes

ఉత్తర అమెరికా ఖండము ఈ అక్షాంశాల మధ్య విస్తరించి ఉన్నది.

(1) $8^0$ నుండి $80^0$ ల ఉత్తర అక్షాంశాలు

(2) $5^0$ నుండి $60^0$ ల ఉత్తర అక్షాంశాలు

(3) $7^0$ నుండి $83^0$ ల ఉత్తర అక్షాంశాలు

(4) $20^0$ నుండి $80^0$ ల ఉత్తర అక్షాంశాలు

116. The founder of the Chola kingdom was ..............

(1) Kulottunga

(2) Raja Raja I

(3) Rajendra

(4) Vijayalaya

చోళ సామ్రాజ్య స్థాపకుడు ..............

(1) కులోత్తుంగుడు

(2) మొదటి రాజరాజు

(3) రాజేంద్రుడు

(4) విజయాలయుడు

www.eenadupratibha.net



117. Brihadiswara temple is situated at ..............

(1) Tanjore

(2) Madhura

(3) Kanchi

(4) Ellora

బృహదీశ్వరాలయము ఇచ్చట ఉన్నది ..............

(1) తంజావూరు

(2) మధుర

(3) కంచి

(4) ఎల్లోరా

118. Khurram was the title of the Mughal Emperor, ..................

(1) Aurangazeb

(2) Shahjahan

(3) Humayun

(4) Jahangir

'ఖుర్రమ్' అనే బిరుదు పొందిన మొఘల్ చక్రవర్తి

(1) ఔరంగజేబు

(2) షాజహాన్

(3) హుమాయున్

(4) జహాంగీరు

119. The first people who discovered a sea route to India were ..............

(1) the Portuguese

(2) the English

(3) the Spanish

(4) the Dutch

భారత దేశానికి మొదటగా సముద్ర మార్గమును కనిపెట్టిన వారు ..............

(1) పోర్చుగీసువారు

(2) ఆంగ్లేయులు

(3) స్పెయిన్‌వారు

(4) డచ్చివారు

120. 'Khondalite' type of quality stone is found in ..............

(1) Chittoor

(2) Warangal

(3) Khammam

(4) North Andhra

'ఖొండాలైట్' అనే శ్రేష్టమైన రాళ్ళు ఈ ప్రాంతంలో దొరుకుతాయి ..............

(1) చిత్తూరు

(2) వరంగల్

(3) ఖమ్మం

(4) ఉత్తర ఆంధ్రా

121. Radical Democratic Party was established by ..............

(1) Lala Lajapat Rai

(2) M. N. Roy

(3) Arvind Ghosh

(4) Dadabhai Naoroji

రాడికల్ డెమొక్రాటిక్ పార్టీని స్థాపించిన వారు .........

(1) లాలా లజపతి రాయ్

(2) M. N. రాయ్

(3) అరవింద్ ఘోష్

(4) దాదాభాయి నౌరోజి

122. The native people of the Eurasian tundra are known as ...............

(1) the Lapps

(2) the Pygmies

(3) the Eskimos

(4) the Bushmen

టండ్రా మండలంలోని యురేషియాలో నివసించే స్థానిక ప్రజలను ఇలా పిలుస్తారు ...............

(1) లాప్పులు

(2) పిగ్మీలు

(3) ఎస్కిమోలు

(4) బుష్‌మెన్

123. Zend Avesta, stands as an important literary work of ...............

(1) ancient Egyptians

(2) ancient Romans

(3) ancient Persians

(4) ancient Greeks

'జెండా వెస్తా' అనునది ఎవరి యొక్క ముఖ్యమైన సారస్వత గ్రంథము ...............

(1) ప్రాచీన ఈజిప్టియన్లు

(2) ప్రాచీన రోమన్లు

(3) ప్రాచీన పర్షియన్లు

(4) ప్రాచీన గ్రీకులు

124. John Cabot of England made an attempt to discover sea routes to the countries of ..............

(1) North

(2) East

(3) South

(4) West

ఇంగ్లాండ్ దేశానికి చెందిన జాన్ కాబెట్ అను యాత్రికుడు ఈ దిశలో గల దేశాలకు సముద్ర మార్గమును కనిపెట్టుటకు ప్రయత్నించెను ..........

(1) ఉత్తరం

(2) తూర్పు

(3) దక్షిణము

(4) పడమర

125. This is one of the legislative powers of the President of India.

(1) Giving orders to state governments

(2) Issuing ordinances for the welfare of the country

(3) Making treaties with foreign countries

(4) Receiving the Ambassadors

భారత రాష్ట్రపతికి గల శాసన నిర్మాణ అధికారాలలో ఇది ఒకటి ...............

(1) రాష్ట్రప్రభుత్వాల పాలన గురించి ఆదేశాలు జారీ చేయడం

(2) దేశ క్షేమం కొరకు అత్యవసర శాసనాలు జారీ చేయడం

(3) విదేశాలతో సంధులు, ఒప్పందాలు చేసుకోవడం

(4) విదేశీ రాయబారులను ఆహ్వానించడం



www.eenadupratibha.net

126. The formula of Net National Product (NNP) is ..............

(1) Gross Domestic Product – National Income
(2) Gross National Product at market price – (R-P)
(3) Gross National Product – Net Income from abroad
(4) Gross National Product – depreciation

నికర జాతీయోత్పత్తిని ఇలా కనుగొనవచ్చు ...........

(1) స్థూల దేశీయోత్పత్తి – జాతీయాదాయము
(2) మార్కెట్ ధరలలో స్థూల జాతీయోత్పత్తి – (R–P)
(3) స్థూల జాతీయోత్పత్తి – విదేశాల నుండి వచ్చు నికర ఆదాయం
(4) స్థూల జాతీయోత్పత్తి – తరుగుదల

127. The highest tidal range is recorded at ..............

(1) Bay of Combay
(2) Bay of Bengal
(3) Bay of Fundy
(4) Bay of Hudson

అత్యధిక వేలాపరిమితి నమోదు కాబడిన ప్రాంతము

(1) కాంబే అఖాతము
(2) బంగాళాఖాతము
(3) ఫండీ అఖాతము
(4) హడ్సన్ అఖాతము

128. The chemical composition of the core layer of the earth is ..............

(1) silica and magnesium
(2) nickel and iron
(3) oxygen and magnesium
(4) silica and aluminium

భూ కేంద్రమండలములోని రసాయనాల సమ్మేళనము

(1) సిలికా మరియు మెగ్నీషియం
(2) నికెల్ మరియు ఇనుము
(3) ఆక్సిజన్ మరియు మెగ్నీషియం
(4) సిలికా మరియు అల్యూమినియం

129. 'Lambert' and 'Beardmore' are .........

(1) cold winds
(2) ice bergs
(3) ice sheets
(4) glaciers

'లాంబెర్ట్' మరియు 'బియర్డ్‌మోర్' అనునవి ........

(1) చల్లని పవనములు
(2) మంచు కొండలు
(3) హిమ పటలాలు
(4) హిమానీనదములు

130. 'Kavirajamarga' in Kannada language was written by this Rashtrakuta ruler.

(1) Dhruva
(2) Kirtivarman
(3) Amoghavarsha
(4) Dantidurga

కన్నడ భాషలో 'కవిరాజమార్గము' అను గ్రంథమును వ్రాసిన రాష్ట్రకూట రాజు ..............

(1) ధ్రువుడు
(2) కీర్తివర్మన్
(3) అమోఘ వర్షుడు
(4) దంతిదుర్గుడు

131. The rays of the sun fall vertically on the Tropic of Cancer on the day, .......

(1) December 22

(2) September 23

(3) June 21

(4) March 21

కర్కట రేఖ మీద సూర్యుని కిరణాలు లంబంగా పడు రోజు ..............

(1) డిసెంబరు 22

(2) సెప్టెంబరు 23

(3) జూన్ 21

(4) మార్చి 21

132. The time taken by the earth while rotating across its own axis to cross a distance of one degree interval is ................

(1) 2 minutes

(2) 4 minutes

(3) 6 minutes

(4) 8 minutes

భూమి తన అక్షంపై తిరుగుతూ తాను ఒక డిగ్రీ దూరం తిరగడానికి పట్టు సమయం ..............

(1) 2 నిమిషాలు

(2) 4 నిమిషాలు

(3) 6 నిమిషాలు

(4) 8 నిమిషాలు

133. The addition symbol '+' (plus symbol), a conventional sign shown on the map indicates a/an ..............

(1) spring

(2) mine

(3) well

(4) oil well

కూడిక గుర్తు '+' (ప్లస్ గుర్తు), సాంకేతిక చిహ్నాన్ని పటములో చూపినట్లయితే అది ఈ అంశాన్ని సూచిస్తుంది ............

(1) ఊట బావి

(2) గని

(3) బావి

(4) నూనె బావి

134. Visakhapatnam is situated on the railway line ................

(1) Bangalore–Hyderabad

(2) Kachiguda–Manmad

(3) Madras–Guntakal

(4) Madras–Kolkata

విశాఖ పట్టణము ఈ రైలు మార్గములో ఉన్నది ......

(1) బెంగళూరు–హైదరాబాదు

(2) కాచిగూడ–మన్మాడ్

(3) మద్రాసు–గుంతకల్

(4) మద్రాసు–కోల్‌కత్తా

www.eenadupratibha.net

www.eenadupratibha.net



135. Subsidiary alliance was first accepted by the native ruler, ...........

(1) Nawab of Hyderabad

(2) Nawab of Junagadh

(3) Nawab of Carnatic

(4) Nawab of Bengal

సైన్యసహకార పద్ధతిని అందరికన్నా ముందుగా అంగీకరించిన స్వదేశీ రాజు ..............

(1) హైదరాబాదు నవాబు

(2) జునాగఢ్ నవాబు

(3) కర్ణాటక నవాబు

(4) బెంగాలు నవాబు

136. The day that is celebrated as a 'National Day' in France every year is ......................

(1) July 25

(2) July 4

(3) July 14

(4) June 21

ఫ్రాన్సులో ప్రతి యేటా 'జాతీయదినం' గా జరుపుకొను రోజు ..............

(1) జులై 25

(2) జులై 4

(3) జులై 14

(4) జూన్ 21

137. The battle that marked the beginning of the establishment of British power in India was ...........

(1) First Mysore War

(2) The Battle of Plassey

(3) First Carnatic War

(4) The Battle of Buxar

భారత దేశంలో బ్రిటీషు అధికారాన్ని స్థాపించడానికి నాంది పలికిన యుద్ధం ..............

(1) మొదటి మైసూరు యుద్ధం

(2) ప్లాసీ యుద్ధం

(3) మొదటి కర్ణాటక యుద్ధం

(4) బక్సార్ యుద్ధం

138. The term 'socialistic state' is included in the preamble of the Indian Constitution through this amendment –

(1) 41st

(2) 43 rd

(3) 44 th

(4) 42 nd

ఈ రాజ్యాంగ సవరణ ద్వారా 'సామ్యవాద రాజ్యం' అనే పదం భారత రాజ్యాంగ ప్రవేశికలో చేర్చబడినది.

(1) 41 వ

(2) 43 వ

(3) 44 వ

(4) 42 వ

139. To teach the topic 'food production in Andhra Pradesh', this chart is more suitable.

(1) Flow chart
(2) Relationship chart
(3) Tabulation chart
(4) Genealogy chart

'ఆంధ్ర ప్రదేశ్‌లో ఆహార ఉత్పత్తి' అను పాఠ్య బోధనకు అనువైన చార్టు.

(1) ప్రవాహ చార్టు
(2) సంబంధాలను సూచించు చార్టు
(3) పట్టికా చార్టు
(4) వంశవృక్ష చార్టు

140. Identify the correct statement.

(1) Measurement is limited to qualitative description
(2) Measurement is limited to quantitative description
(3) Evaluation is limited to qualitative description
(4) Evaluation is limited to quantitative description

సరైన వాక్యాన్ని గుర్తించండి.

(1) మాపనము గుణాత్మక వివరణకే పరిమితము
(2) మాపనము పరిమాణాత్మక వివరణకే పరిమితము
(3) మూల్యాంకనము గుణాత్మక వివరణకే పరిమితము
(4) మూల్యాంకనము పరిమాణాత్మక వివరణకే పరిమితము

141. An ideal test should always measure what it seeks to measure. This characteristic of a test is called as .....

(1) validity
(2) practicability
(3) objectivity
(4) reliability

ఒక ఆదర్శ నికష ఏ విషయాన్ని పరీక్షించడానికి తయారు చేయడం జరిగిందో ఆ విషయాన్ని సరిగా పరీక్షించగలిగితే ఆ నికషకు ఈ లక్షణం కలదని చెప్ప వచ్చును

(1) సప్రమాణత
(2) ఆచరణాత్మకత
(3) వస్తాశ్రయత
(4) విశ్వసనీయత

142. This is one of the technical factors for social change.

(1) Population explosion
(2) Development in tele-communication and transport system
(3) Preparation and execution of plans
(4) Changes in customs and traditions

సామాజిక పరివర్తనలో ఇది ఒక సాంకేతిక కారకము.

(1) జనాభా విస్ఫోటనము
(2) రవాణా మరియు భావప్రసార వ్యవస్థలలో అభివృద్ధి
(3) ప్రణాళికల తయారీ మరియు అమలు
(4) సామాజిక కట్టుబాట్లు/ఆచారాలు మరియు సంప్రదాయాలలో మార్పు

143. The value, 'equality' comes under this dimension.

(1) Moral value
(2) Vocational value
(3) Democratic value
(4) Cultural value

'సమానత్వం' అను విలువ ఈ రకము (dimension) నకు చెందును.

(1) నైతిక విలువ
(2) వృత్తిదాయక విలువ
(3) ప్రజాస్వామ్య విలువ
(4) సాంస్కృతిక విలువ

144. After listening to the topic census – 2011, a student was able to prepare various graphs related to that concept. This comes under this objective.

(1) Skill
(2) Knowledge
(3) Attitude
(4) Appreciation

జనాభా–2011 అను అంశము విన్న ఒక విద్యార్థి వివిధ రకాల జనాభా సంబంధిత గ్రాఫ్‌లను తయారు చేయగల్గుట అనునది ఈ లక్ష్యమునకు చెందును.

(1) నైపుణ్యం
(2) జ్ఞానము
(3) వైఖరి
(4) ప్రశంస

145. This is not one of the four steps for curriculum development in a particular subject of the Ralph Tyler curriculum development model ......

(1) Evaluation of the purposes
(2) Organization of experiences related to the purposes
(3) Defining the purposes
(4) Selection of activities

కరికులం అభివృద్ధికి సంబంధించి, ఒక ప్రత్యేక విషయానికి రాల్ఫ్ టైలర్ సూచించిన నమూనాలోని నాలుగు సోపానాలలో లేనిది ..............

(1) ఉద్దేశాలను మూల్యాంకనం గావించుట
(2) ఉద్దేశాలకు సంబంధించి అనుభవాలను నిర్వహించుట
(3) ఉద్దేశాలను నిర్వచించుట
(4) కృత్యాలను ఎంపిక చేయుట

146. The present social studies textbooks of Andhra Pradesh for the classes VI to VIII are prepared by focussing on this approach.

(1) Spiral approach
(2) Integrated approach
(3) Disciplinary approach
(4) Correlated approach

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రస్తుత 6 నుండి 8 తరగతుల సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకాలు ఈ ఉపగమము పై దృష్టి కేంద్రీకరించి రూపొందించబడినవి.

(1) ఉదావర్త ఉపగమం
(2) సమైక్య ఉపగమం
(3) విషయసంబంధ ఉపగమం
(4) సహసంబంధ ఉపగమం

147. To teach the topic, 'Foreign Policy of India', the most suitable method is ..............

(1) discussion method

(2) source method

(3) problem solving method

(4) lecture-demonstration method

'భారత దేశ విదేశాంగ విధానం' అను పాఠ్యబోధనకు చాలా అనువైన పద్ధతి ..............

(1) చర్చా పద్ధతి

(2) మూలాధార పద్ధతి

(3) సమస్యా పరిష్కార పద్ధతి

(4) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

148. The use of movements in the classroom by the Social Studies teacher comes under this type of teaching skills.

(1) Skills of using teaching aids

(2) Skills of interaction

(3) Skills of class management

(4) Skills of communication

ఒక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తరగతి గదిలో కదలికలు చేయుట అనునది ఈ బోధనా నైపుణ్యాల రకమునకు చెందును.

(1) బోధనోపకరణాలు ఉపయోగించు నైపుణ్యాలు

(2) ప్రతిచర్యా నైపుణ్యాలు

(3) తరగతి గది నిర్వహణ నైపుణ్యాలు

(4) భావప్రసార నైపుణ్యాలు

149. This method is suitable at the practice stage of learning.

(1) Inductive method

(2) Deductive method

(3) Project method

(4) Story telling method

అభ్యసన యొక్క ఆచరణ దశలో ఈ పద్ధతి అనువైనది.

(1) ఆగమన పద్ధతి

(2) నిగమన పద్ధతి

(3) ప్రాజెక్టు పద్ధతి

(4) కథా పద్ధతి

150. 'Diaries' come under this type of source.

(1) Oral source

(2) Source of customs and traditions

(3) Archaeological source

(4) Written source

'దిన చర్య పుస్తకాలు' ఈ మూలాధారాల రకానికి చెందును.

(1) మౌఖిక ఆధారాలు

(2) ఆచారాలు మరియు సంప్రదాయాలు గల ఆధారాలు

(3) పురావస్తు సంబంధ ఆధారాలు

(4) లిఖిత ఆధారాలు